క్లుప్తంగా

బ్రౌన్ సేవలు చిరస్మరణీయం

రాజమహేంద్రవరం సిటీ: తెలుగుభాషకు సీపీ బ్రౌన్ చేసిన సేవలు చిరస్మరణీయమని అవధాన సరస్వతి పీఠాధిపతి, సహస్రావధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ కీర్తించారు. సోమవారం సన్నిధానం శాస్త్రి ఆధ్వర్యంలో బ్రౌన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పాశ్చాత్యునిగా ఇక్కడకు వచ్చి, తన అధికార విధులు నిర్వర్తిస్తూనే తెలుగుభాష అభివృద్ధికి ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు.

మొరార్జీ దేశాయ్ జీవితం ఆదర్శనీయం

సీటీఆర్ఐ: మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ జీవితం ఆదర్శనీయమని సినీనటుడు జిత్‌మోహన్‌మిత్ర అన్నారు. మొరార్జీ దేశాయ్ 28వ వర్ధంతిని సోమవారం జిత్‌మోహన్‌మిత్ర కళావేదికపై నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టు వీఎస్ఎస్ కృష్ణకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మొరార్జీ దేశాయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. దేశినీడి బలరాం నాయుడు, ఆడబాల మరిడయ్య, సుక్కిరెడ్డి శ్రీనివాస్, సలాది వెంకటేశ్వరరావు, చంటి పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలి

రాజమహేంద్రవరం సిటీ: విద్యుత్ చార్జీలను తగ్గించాలంటూ టీడీపీ శ్రేణులు సోమవారం జాంపేట విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టాయి. కార్యక్రమంలో ఆదిరెడ్డి వాసు, ఆదిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



మజ్జిగ పంపిణీ చేస్తున్న చందన నాగేశ్వర్

ధవళేశ్వరం: వైఎస్సార్ సీపీ నాయకుడు రామ్‌శర్మ జన్మదినం సందర్భంగా ధవళేశ్వరం ఇండస్ట్రియల్ కాలనీలో సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులు గోలి దేవకుమార్, డాక్టర్ చొల్లంగి సత్యగిరి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. దీనిని వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ప్రారంభించారు. రామ్‌శర్మ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో శ్రీరంగం బాలరాజు, అయినం చంద్రశేఖర్, పూడి విజయ్‌కుమార్, సాదే సురేష్, బలగం ప్రమోద్, నరేంద్రవరపు మోహన్ పాల్గొన్నారు.

13న విగ్రహాల ఆవిష్కరణ

కడియం: వీరవరం మెయిన్‌రోడ్డులో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పార్కు, ఆయన విగ్రహం, అలాగే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహ ఆవిష్కరణ ఈనెల 13వ తేదీన జరుగుతుందని అంబేడ్కర్ కమిటీ సభ్యులు తెలిపారు. పార్కు నిర్మాణం, అంబేడ్కర్ విగ్రహాన్ని డాక్టర్ సత్తి భాస్కరరెడ్డి, రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు సమకూర్చారన్నారు. ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు హాజరవుతారన్నారు.

టేబుల్ టెన్నిస్ కోచింగ్‌కు చార్వి ఎంపిక

ప్రకాశం నగర్: జపాన్‌లో ఎల్ఎంజిల్స్ ఆర్గనైజేషన్ టేబుల్ టెన్నిస్‌లో తొమ్మిది రోజుల శిక్షణకు నగరానికి చెందిన చార్వి ఎంపికైనట్లు ఆమె తల్లిదండ్రులు రాజ్యలక్ష్మి, పాల్గుణ్ సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. టెబుల్ టెన్నీస్‌లో పలు పతకాలు సాధించిన చార్విని రోటరీ క్లబ్ విశాఖ వ్యాలీ సంస్థ కోచింగ్‌కు ఎంపిక చేసిందన్నారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన




బొమ్మూరు ఏఎంజీలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా పరిశీలకులు మధుసూదనరావు

రాజమహేంద్రవరం రూరల్: మండలంలో జరుగుతున్న ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షలను సోమవారం రాష్ట్ర విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్, జిల్లాస్థాయి పరిశీలకుడు డి.మధుసూదనరావు పరిశీలించారు. బొమ్మూరులోని ఏఎంజీ, జీపీఆర్ హైస్కూల్, ధవళేశ్వరంలోని బాలురు, బాలికల ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఏర్పాట్లపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

ప్రజలందరి ఆరోగ్యమే లక్ష్యం

రాజానగరం: ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించాలనే ఆశయంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ మండారపు సీతారత్నం అన్నారు. సూర్యారావుపేటలో సోమవారం నిర్వహించిన వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. 60 ఏళ్ల పైబడిన పేదలకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేయించడంతో పాటు ఉచితంగా కళ్లజోళ్లు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమం మండలంలోని ప్రతి గ్రామంలో ఈనెల 31 వరకు కొనసాగుతుందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ టి.రవికుమార్, ఆప్తమాలిక్ ఆఫీసర్ ఎస్.ప్రసన్నకుమార్, సర్పంచ్ కె.ప్రసాద్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఈట్ స్ట్రీట్.. టేస్ట్ గ్రేట్





ఈట్‌స్ట్రీట్‌లో షాపులు

- అబ్బురపరుస్తున్న వెరైటీ రుచులు
- అదరహో అంటున్న నగర వాసులు

కంబాలచెరువు: ఈట్ స్ట్రీట్.. టేస్ట్ గ్రేట్ అంటూ నగరవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాజమహేంద్రవరంలోని ఆర్ట్స్ కళాశాలకు వెళ్లే రోడ్డు నుంచి ఇంటర్ బోర్డు కార్యాలయం వరకు పదుల సంఖ్యలో ఈట్ నైట్ స్ట్రీట్ స్టాళ్లు ఏర్పాటు చేశారు. ప్రతి రోజూ సాయంత్రం ఆరు అయ్యిందంటే విద్యుత్ దీపాలతో, నగర వాసుల సందడితో కోలాహలంగా కనిపిస్తోంది. ఆహార ప్రియులకు మంచి వేదికలా మారింది. తక్కువ ధరకు, రుచికరమైన పదార్థాలు ఇక్కడ లభ్యమవుతున్నాయి. నగర వాసులు కుటుంబ సమేతంగా ఇక్కడకు వచ్చి, నచ్చిన పదార్థాలను తింటున్నారు. ఒకేచోట అనేక రకాల రుచికరమైన ఆహార పదార్థాలు ఇక్కడ దొరుకుతున్నాయి.

వెరైటీ రుచులు

నైట్ ఈట్ స్ట్రీట్‌లో ఆహార ప్రియులకు వెరైటీ రుచులను అందిస్తున్నారు. పుచ్చకాయలో పలు రకాల ఫ్రూట్స్ మిక్స్ చేసి రకరకాల ఐస్‌క్రీమ్స్ వేసి నట్స్‌తో అలంకరించి అందించే ఫ్రూట్ బౌల్, కర్బూజా పండులో ఐస్‌క్రీమ్, నట్స్‌లో అలంకరించే ఫ్రెష్ ఫ్యూల్ కర్బూజా వంటి ఆరోగ్యకరమైన ఫ్రూట్ జ్యూస్‌లు లభిస్తున్నాయి. పరోటాని కుండలో పెట్టి అందులో చికెన్ వేసి, మనముందే వండి ఇచ్చే కుర్తాస్ ధమ్ పరోటా, మెమోస్, ఫుండ్ ఫాండా షవర్మా, ఛీజ్ దోస, ఘీదోస, బటర్ దోస, పొట్టిక్కలు, చికెన్ చీకులతో పాటు సాధారణ అన్ని రకాల ఆహార పదార్థాలు ఇక్కడ లభిస్తున్నాయి.



కుర్తాస్ ధమ్ పరోటా

రోజూ సాయంత్రం ఆరు గంటల నుంచి అర్ధరాత్రి 12 వరకు ఈట్ స్ట్రీట్‌లో ఫుడ్ స్టాళ్లు అందుబాటులో ఉంటున్నాయి.



కర్బూజాలో ఐస్‌క్రీమ్

ఆదరణ బాగుంది



నైట్ ఈట్ స్ట్రీట్‌కు ప్రారంభంలో ఆదరణ తక్కువగా ఉండేది. నేటి పూర్తి రద్దీగా మారిపోయింది. అన్ని రకాల ఫుడ్ ఒకే చోట లభిస్తుండడంతో నగరవాసులు కుటుంబంతో సహా ఇక్కడ వచ్చి, నచ్చిన పదార్థాలను తింటున్నారు. ఇక్కడ స్టాళ్లలో నిత్యం తినేవే కాకుండా కొన్ని వెరైటీ పదార్థాలను తయారు చేస్తున్నాం. ఇక్కడి వచ్చే ప్రతిఒక్కరూ వీటిని ఆదరిస్తున్నారు.

– ప్రసాద్, ఫ్రెష్‌ఫ్యూల్ జ్యూస్ స్టాల్ నిర్వాహకుడు. నైట్ ఈట్ స్ట్రీట్

పర్వతారోహకుడు ఉమేష్‌కు అవార్డు



ఉమేష్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజమహేంద్రవరం సిటీ: నగరానికి చెందిన టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు, పర్వతారోహకుడు ఆచంట ఉమేష్ ఢిల్లీకి చెందిన ప్రముఖ ఇంటర్నేషనల్ ఐకానిక్ అవార్డ్స్ 2023కి గాను అడ్వెంచర్ స్పోర్ట్స్ విభాగంలో ఎంపికయ్యాడు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజాను మర్యాదపూర్వకంగా కలిశాడు. ఆచంట ఉమేష్ 2021లో ఆఫ్రికా ఖండంలోని ఎత్తయిన మౌంట్ కిలిమంజారో, 2022లో యూరోపు ఖండంలోని మౌంట్ ఎల్బ్రస్, నవంబర్‌లో ఆస్ట్రేలియాలోని మౌంట్ కోజిస్కోను అధిరోహించి రికార్డు సృష్టించాడు. 2023లో ప్రపంచంలోనే అతి ఎత్తయిన మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించేందుకు సన్నద్ధమవుతున్నాడు.

ఉప్పులూరి అభిమానుల సేవా కార్యక్రమాలు

రాజమహేంద్రవరం రూరల్: వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, వెంకటనగరం మాజీ సర్పంచ్ ఉప్పులూరి వీర వెంకట సత్యనారాయణ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన అభిమానులు తొర్రేడు, వెంకటనగరం, రాజమహేంద్రవరంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొర్రేడులోని బాలాజీ టౌన్‌షిప్‌లో జరిగిన కార్యక్రమంలో ఉప్పులూరి రాము ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. వెంకటనగరం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లేఅవుట్ వద్ద ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. లాలాచెరువులోని స్వర్ణాంధ్ర ఆశ్రమంలో వృద్ధులకు దుస్తులు, నిత్యావసరాలు, జియోన్ పాఠశాలలో పిల్లలకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. తొర్రేడు సెంటర్‌లో ఉప్పులూరి చిత్రపటానికి అభిమానులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉప్పులూరి అభిమానులు, తొర్రేడు, వెంకటనగరం గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



స్వర్ణాంధ్ర ఆశ్రమంలో చీరలు పంపిణీ చేస్తున్న ఉప్పులూరి రాము

ఎంపీటీసీ నాగరాజుకు పరామర్శ

కడియం: పితృవియోగంతో బాధపడుతున్న దుళ్ల ఎంపీటీసీ కట్టుంగ నాగరాజును సోమవారం పలువురు పరామర్శించారు. ఆయన తండ్రి పోలీసు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్, ఏపీ గ్రీనింగ్‌అండ్‌బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు పరామర్శించారు. వారి వెంట సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, ఉపసర్పంచ్ తోకల శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ టేకి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు సన్నపు బ్రహ్మానందం, జిలగం గంగాధరం, నామాల బాల సరోజని, కాలెపు చెల్లారావు, వార్డు సభ్యులు వట్టి శివ, నామాల సుధాకర్ ఉన్నారు.

26న వీరాస్వామి విగ్రహావిష్కరణ

కడియం: నర్సరీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, దివంగత తాడాల వీరాస్వామి విగ్రహాన్ని ఈనెల 26వ తేదీన జాతీయ రహదారి పక్కనే ఆయన ఇళ్ల స్థలాలకు దానంగా ఇచ్చిన కాలనీ వద్ద ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వైఎస్సార్ సీపీ జేసీఎస్ కన్వీనర్ తాడాల విష్ణుచక్రవర్తి తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకుల సమక్షంలో ఆవిష్కరణ ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజాకు నర్సరీ రైతులతో కలిసి ఆహ్వానం అందించామన్నారు. నర్సరీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి శివాజీ, నర్సరీ రైతులు తాడాల నాగేశ్వరరావు, రవికుమార్, రఘురాం, జగదీష్, బాబులు, శ్రీను, విజయ్, వెంకటేశ్వరరావు, ప్రసాద్, ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి దాడిశెట్టి రాజాకు మొక్క అందజేసి, ఆహ్వానం పలుకుతున్న తాడాల చక్రవర్తి

వైభవంగా మహాకాళేశ్వరాలయ వార్షికోత్సవం



మహాకాళేశ్వరాలయంలో పూజలు చేస్తున్న వెంకటరావు దంపతులు, డాక్టర్ గన్ని భాస్కరరావు

అల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): స్థానిక ఇన్నీసుపేట కైలాసభూమి సమీపంలోని మహాకాళేశ్వరాలయం (మరో ఉజ్జయిని) ప్రథమ వార్షికోత్సవాలు ఐదో రోజు సోమవారంతో అత్యంత వైభవంగా ముగిశాయి. ఉదయం నుంచి గణపతి పూజ, రుద్రాభిషేకం, అన్నాభిషేకం, మహాపూర్ణాహుతి నిర్వహించారు. సాయంత్రం శాంతికల్యాణం, వేదస్వస్తి, ప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు పట్టపగలు వెంకటరావు, అనంతలక్ష్మి దంపతులు, జీఎస్ఎల్ అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావు తదితరులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వ్యవస్థాపక కార్యదర్శి తోట సుబ్బారావు తన సొంత నిధులతో ఐదు రోజుల పాటు సుమారు ఐదువేల మందికి అన్నదానం చేశారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సంక్షేమ పాలన

- జగన్‌ను మళ్లీ సీఎంగా ఆశీర్వదించాలి
- జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఎంపీ భరత్‌రామ్

రాజమహేంద్రవరం సిటీ: రాష్ట్రంలో నాలుగేళ్లుగా సంక్షేమ పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు ఇచ్చి, మళ్లీ సీఎంగా ఆశీర్వదించాలని ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. సోమవారం నగరంలోని 3, 13, 35, 37 డివిజన్లలో గృహసారథులు, కన్వీనర్లు, వార్డు ఇన్‌చార్జుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహసారథులు, కన్వీనర్లతో కలసి పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి జగన్ పాలనపై ఆరా తీశారు. పేదలందరి సంక్షేమం కోసం నిరంతరం కష్టపడుతున్న జగన్‌ను మరోమారు సీఎంగా గెలిపించాల్సిన బాధ్యత మీదేనన్నారు. పార్టీ అధిష్టానం పంపిన ఐదు ప్రశ్నలకు లబ్ధిదారులతో సమాధానాలు రాబట్టారు. జగనన్నే మా భవిష్యత్తు అనే నినాదంతో ఉన్న స్టిక్కర్లను లబ్ధిదారులకు అందజేశారు. వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జులు మార్తి లక్ష్మి, బళ్లా సత్యవతి, మార్తి నాగేశ్వరరావు, ప్రసాదుల హరినాథ్, నక్కా నగేష్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్తు

అల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అందరికీ మంచి జరిగిందని మళ్లీ వైఎస్సార్ సీపీని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆ పార్టీ కోఆర్డినేటర్, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ అన్నారు. జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరపాలకసంస్థ పరిధిలోని 18వ డివిజన్ గోడివారి వీధి, రామాలయం ప్రాంతం, 17వ డివిజన్ ఐవోసీ కాలనీలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. లబ్ధిదారులు వారి ఇళ్లకు, సెల్‌ఫోన్లకు మానమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించుకున్నారు. పార్టీ రాష్ట్రకార్యదర్శి మిండి నాగేంద్ర, జేసీఎస్ కన్వీనర్ కొప్పిసీడి ప్రసాద్‌బాబు (రాజమౌళి), రాష్ట్ర ఖాదీబోర్డు వైస్ చైర్మన్ పిల్లి నిర్మల, ఆర్యాపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బిల్డర్ చిన్న, 18వ డివిజన్‌లో ఆంథోని మంజులా కుమారి, అంగాడి సత్యప్రియ, దమ్ము ప్రసాద్, షేక్ ఇమామ్, పడమటి కామరాజు, నాగమణి, హేమశ్రీ, వరలక్ష్మి, 17వ డివిజన్‌లో చీకురుమిల్లి చిన్న, జువ్వల నాగిరెడ్డి, రాజేష్, గుడివాడ ప్రేమ్‌కుమార్, రాజు, పండు పాల్గొన్నారు.

కడియం మండలంలో..

కడియం: మండలంలోని పలు గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం హుషారుగా సాగుతోంది. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, పార్టీ నాయకులు తమ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి పథకాలు అందుతున్న తీరు, సంక్షేమ పథకాల అమలులో గత ప్రభుత్వానికి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యత్యాసాన్ని అడిగి తెలుసుకుంటున్నారు. మండలంలోని జేగురుపాడులో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు, జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్‌చంద్ర స్టాలిన్, ఎంపీటీసీ ఆకుల సుధాకర్, పుట్టా బుజ్జి, పసిశెట్టి దుర్గాదేవి, అంగర రాజు, పెనుమాక మాధురి, వరసాల నాని, లక్ష్మణరావు పాల్గొన్నారు. దుళ్లలో జరిగిన కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోకల శ్రీనివాసరావు, ఉరదాల శ్రీరాములు, తూరు శ్రీశాంతి, చామకూరి సుశీల, కాలెపు వేంకటేశ్వరరావు, తోట కుమార్ పాల్గొన్నారు.



13వ వార్డులో జగనన్నే మా భవిష్యత్‌లో ఆనందం వ్యక్తం చేస్తూ సమ్మతి తెలుపుతున్న మహిళ, చిత్రంలో ఎంపీ భరత్‌రామ్



ఐవోసీ కాలనీలో ఇంటికి స్టిక్కర్ అతికించుకుంటున్న మహిళ, చిత్రంలో చందన నాగేశ్వర్ తదితరులు



జేగురుపాడులో సీఎం జగన్ స్టిక్కర్‌కు తిలకం దిద్దుతున్న మహిళ, చిత్రంలో స్టాలిన్ తదితరులు

ప్రభుత్వ పథకాలకు పేదరికమే అర్హత

- ఎంపీ భరత్‌రామ్
- ఆసరా లబ్ధిదారులతో సమావేశం

రాజమహేంద్రవరం సిటీ: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు పేదరికమే అర్హత అని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. సోమవారం నగరంలోని పేపర్ మిల్లు సమీపంలో 41, 42 డివిజన్లు, సోమాలమ్మ ఆలయం వద్ద రౌతు తాతాలు కల్యాణ మండపంలో 24, 30 డివిజన్లకు చెందిన వైఎస్సార్ ఆసరా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ భరత్‌రామ్ మాట్లాడుతూ జగన్ పాలనలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతోందన్నారు. గత టీడీపీ పాలనలో మాదిరిగా నాయకులు, జన్మభూమి కమిటీల జోక్యం ఉండదన్నారు. మహిళలు ఆర్థికంగా చైతన్యవంతులు కావాలన్నదే జగనన్న ఆశయమన్నారు. రాష్ట్రంలోని 80 వేల మంది డ్వాక్రా అక్కాచెల్లెమ్మలకు రూ.25 వేల కోట్లను రుణమాఫీని నాలుగు దశలలో చేస్తున్నారన్నారు. ఇప్పటివరకూ మూడు విడతల్లో దాదాపు రూ.19 వేల కోట్లను మహిళల బ్యాంకు ఖాతాల్లో జమజేశారన్నారు. రానున్న ఎన్నికలలో సీఎం జగనన్నకు సంపూర్ణ మద్దతు ఇచ్చి ఆశీస్సులు అందజేయాలని కోరారు. డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కు అందించారు. అనంతరం సీఎం జగన్ కటౌట్‌కు లబ్ధిదారులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమాల్లో పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, 24, 30, 41, 42 డివిజన్ల ఇన్‌చార్జులు అరవ సురేష్, కాటం ప్రియాంక, ఎం.సుభాష్ రెడ్డి, నామన వాసు, టీకే విశ్వేశ్వరరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జులు పోలు విజయలక్ష్మి, కొత్త విజయ రాజ్యలక్ష్మి, సబ్బారపు సూరిబాబు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

సమస్యలను పరిష్కరించడమే గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమ లక్ష్యమని ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. సోమవారం 46వ డివిజన్‌లో సొసైటీ బిల్డింగ్ పార్కు నుంచి ఆ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. కాలువలో సిల్ట్‌ను మున్సిపల్ శానిటరీ సిబ్బంది సక్రమంగా తీయడం లేదని స్థానికులు చెప్పడంతో.. డ్రైనేజీలో పూడికను ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం 46వ డివిజన్ ఇన్‌చార్జి మేడబోయిన సునీల్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, పోలు విజయలక్ష్మి, తిరగాటి దుర్గ, పాలిక శ్రీను పాల్గొన్నారు.



వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కు అందజేస్తున్న ఎంపీ భరత్‌రామ్



గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ భరత్‌రామ్

సినిమాలు

రాజమహేంద్రవరం		
శ్యామల	:	మీటర్
సూర్యమినీ	:	భూతవైద్యుడు
సూర్యప్యాలెస్	:	రావణాసుర
స్వామి	:	రావణాసుర
అశోక	:	దసరా
శివజ్యోతి	:	బలగం
రాజా	:	రావణాసుర
ఊర్వశి	:	దాస్‌కాదమ్కీ
రంభ	:	రావణాసుర
మేనక	:	దేశముదురు
నామవరం		
వీఎస్ మహల్	:	దసరా
ధవళేశ్వరం		
మురళీకృష్ణ	:	దసరా
కడియం		
వెంకటసూర్య	:	రావణాసుర

దాడి చేసి సొమ్ములతో పరారైన ముగ్గురి అరెస్టు

కంబాలచెరువు: స్థానిక గోదావరి బండ్ దోబీఘాట్ వద్ద ఒక వ్యక్తిని అడ్డగించి అతడిపై దాడి చేసి రూ.30 వేలు, సెల్‌ఫోన్ లాక్కెళ్లిన ముగ్గురిని సోమవారం రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. కొవ్వూరుకు చెందిన పాసల రామకృష్ణ అరటిపండ్ల వ్యాపారం చేసుకునేందుకు తన మోటారు సైకిల్‌పై వస్తుండగా ఉల్లితోట వీధికి చెందిన మసబత్తుల కోటేశ్వరరావు, గాదాలమ్మ నగర్ నిమ్మకాయల మార్కెట్‌కు చెందిన సింగం దుర్గాప్రసాద్, ఈతకోటకు చెందిన జనపరెడ్డి శ్రీను వెనుక నుంచి వచ్చి దాడి చేశారు. అతడి వద్ద నున్న సొమ్ము, సెల్‌ఫోన్ లాక్కెళ్లారు. దీనిపై ఈనెల ఒకటో తేదీన పోలీసులకు రామకృష్ణ ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన పోలీసులు నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారు. మొదటి నిందితుడు మసబత్తుల కోటేశ్వరరావు.. రామకృష్ణ వద్ద కూలీగా పనిచేస్తున్నాడని, అతను సొమ్ములతో వస్తాడని తెలిసి ముందుగా పథకం వేసి ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కేసును ఛేదించిన సీఐ గణేష్, ఎస్సై జీవీవీ సత్యనారాయణ, పోలీసు సిబ్బందిని ఎస్పీ సుధీర్‌కుమార్‌రెడ్డి, ఏఎస్పీ జి.వెంకటేశ్వరరావు, డీఎస్పీ శ్రీలత అభినందించారు.

సెంట్రల్ జైలు ఖైదీ ఆత్మహత్య

కంబాలచెరువు: రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో జీవిత ఖైదీగా శిక్ష అనుభవిస్తున్న మాసదాస శ్రీనురవి (25) సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడు. కడియం మండలం మురమండకు చెందిన శ్రీను రవి ఒక హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. అతడిపై నేరం రుజువు కావడంతో జీవితఖైదు విధిస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి 25న కోర్టు తీర్పుఇచ్చింది. దీంతో అతడిని సెంట్రల్ జైలుకి తరలించారు.

అక్కడ శిక్ష అనుభవిస్తున్న శ్రీను రవి మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో జైలులో తన వద్ద ఉన్న క్లాత్‌తో ఉరి వేసుకున్నాడు. గమనించిన జైలు సిబ్బంది ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

14న అంబేడ్కర్ సమైక్య యాత్ర

రాజమహేంద్రవరం సిటీ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఈనెల 14న నిర్వహించే జయంతి ఉత్సవ సమైక్య యాత్రలో అంబేడ్కర్ అభిమానులందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఐక్యవేదిక పిలుపునిచ్చింది. ఈ మేరకు సోమవారం లాలాచెరువులోని స్వర్ణాంధ్ర ఆశ్రమంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్సవ యాత్ర జెండాలు, టీ షర్టులను ఆవిష్కరించి కావాల్సిన వారికి అందించారు. సందర్భంగా ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ ఉత్సవ యాత్రలో పాల్గొనే వారందరూ విధిగా టీషర్టు జెండా పట్టుకు రావాలని పిలుపునిచ్చారు. జెండాలు కావాల్సిన స్వర్ణాంధ్ర సేవాసంస్థలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ అజ్జరపు వాసు, కోకన్వీనర్ ఎస్.గన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



టీషర్టులు పంపిణీ చేస్తున్న దృశ్యం